# వరండాల్లోనే భోజనాలు

- ప్రభుత్వ పాఠశాలల్లో డైనింగ్ హాళ్లు కరువు
- కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేయాల్సిన పరిస్థితి
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



పల్లెర్లలో వరండాలో కూర్చుని తింటున్న విద్యార్థులు



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని పాలకులు చెబు తున్నప్పటికీ ఇంకా క్షేత్ర స్థాయిలో చాలా చోట్ల పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గత ప్రభుత్వం మన ఊరు మనబడి, ప్రస్తుత ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల అనే కార్యక్రమాలు చేపడుతోంది. పాఠశాలలకు ప్రత్యేక నిధులు వెచ్చించి వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. చాలా పాఠశాలల్లో నేటికి మధ్యాహ్న భోజనం చేయడానికి డైనింగ్ హాళ్లు లేవు. తరగతి గదుల ముందు గల వరండాల్లో కింద కూర్చుని విద్యార్థులు భోజనాలు చేయాల్సిన పరిస్థితి ఉంది.

**ఒక్క పాఠశాలలోనే..**

ఆత్మకూరు(ఎం) మండలంలో 6 జిల్లా పరిషత్ పాఠశాలలో 554 మంది విద్యార్థులు, 15 ప్రాథమిక పాఠశాలల్లో 375 మంది విద్యార్థులు, 3 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 77 మంది విద్యార్దులు విద్యను అభ్యసిస్తున్నారు. కాగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రమే డైనింగ్ హాల్ ఉంది. మిగతా 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 3 ప్రాథమికొన్నత, 15 ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్ వసతి లేదు. డైనింగ్‌హాల్స్ లేకపోవడంతో పాఠశాల ఆవరణలోని చెట్ల కిందనీడలో, గదుల ముందు వరండాల్లో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో తేలికపాటి వర్షం పడిన వరండాలో వర్షపు చినుకులు పడుతుండడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ నిర్మించాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

### ఇబ్బంది పడుతున్నాం



"పాఠశాలలలో వంట గది ఒక దగ్గర ఉంటుంది. వరండా వంట గదికి దూరం ఉంటుంది. అక్కడికి అన్నం పెట్టుకుని పోయి తింటున్నాం. వంట గది సమీపంలో డైనింగ్ హాల్ నిర్మాణం చేసినట్లయితే బాగుంటుంది. డైనింగ్ హాల్ వసతి లేక పోవడంతో భోజన సమయంలో ఇబ్బందులు పడుతున్నాం.

– సాత్విక్, 7వ తరగతి, పల్లెర్ల

### డైనింగ్ హాల్ నిర్మించాలి



"పాఠశాలలో మధ్యాహ్నం వంట చేయడానికి వంట గదులను నిర్మాణం చేశారు. మంచినీటి వసతిని కల్పించారు. కానీ విద్యార్థులు కూర్చుని తినడానికి డైనింగ్ హాల్ మాత్రం నిర్మించడం లేదు. దీంతో కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం స్పందించి ప్రతి పాఠశాలకు డైనింగ్ హాల్ నిర్మించాలని కోరుతున్నాం.

– ఎస్‌కె. హమీన, 10 తరగతి, పల్లెర్ల

## చేనేతల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న కర్నాటి ధనుంజయ

ఆలేరు: చేనేతల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ హ్యాండ్లూమ్ బోర్డు సభ్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ధనుంజయ అన్నారు. మంగళవారం ఆలేరు బీజేపీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్టలో జరుగనున్న సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సృజన్‌కుమార్,ఎలగల వెంకటేష్, రచ్చ శ్రీనివాస్, ఎన్నం శివకుమార్, కామిటికారి కృష్ణ,తునికి దశరథ, గుర్రం నరిసింహ, అమృతం నరసింహ, ఏలూరు సత్యనారాయణ, రచ్చ హరికుమార్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ బసవలింగం, ఏలూరు సత్యనారాయణలు పాల్గొన్నారు.

## షూ, టై, బెల్టుల పంపిణీ



షూ, టై, బెల్టులు అందజేస్తున్న ఎంఈఓ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పల్లెర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన నాయిని ధర్మపాల్‌రెడ్డి సమకూర్చిన షూ, టై, బెల్టులను మంగళవారం ఎంఈఓ కొత్త మహదేవ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పర్యటనను జయప్రదం చేయాలి

భువనగిరి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఈ నెల 7న భువనగిరిలో నిర్వహించే పర్యటనను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం కోరారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలకడంతో పాటు పాత బస్టాండ్ నుంచి వినాయక చౌరస్తా మీదగా ఎంఎస్‌ఆర్ గార్డెన్ వరకు బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం గార్డెన్‌లో జరిగే సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు రామకృష్ణారెడ్డి, ఊదరి లక్ష్మీ, కోల్లోజు సతీష్, యాట వెంకటేష్, కృష్ణచారి, ఉడుత భాస్కర్, మల్లికార్జున్, తిరుమల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో మరమ్మతులకు 25శాతం నిధులు మంజురయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో కళాశాలల్లో శానిటేషన్, ఎలక్ట్రిసిటి, సివిల్ పనులకు ఖర్చు చేయాలని సూచించారు. సమావేశంలో డీఐఈఓ రమణి, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

### అధికారులే రేషన్‌కార్డులు పంపిణీ చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులను లబ్ధిదారులకు అధికారులే పంపిణీ చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డులు అందజేయడం సబబు కాదన్నారు. రేషన్ కార్డులను తహసీల్దార్ కార్యాలయం నుంచి డీలర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం రేషన్ కార్డులను పంపిణీ చేస్తూ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారానికి తెరలేపారన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి: మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాలలో కామర్స్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టు భర్తీ కోసం అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వప్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 9 వరకు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, మరిన్ని వివరాలకు 76708 58056ను సంప్రదించాలని కోరారు.

**సబ్సిడీ యంత్ర పరికరాలకు..**

వలిగొండ : ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజినీదేవి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బ్యాటరీ స్ప్రేయర్లు 76, పవర్ స్ప్రేయర్లు 12, రోటోవేటర్స్ 4, సీడ్ డ్రిల్ 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్ 1, స్ట్రాబేలర్ 1, బండ్ ఫార్మర్ 1 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెద్దరైతులకు 40 శాతం, చిన్న సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో యంత్ర పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తుతోపాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార కార్డు, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్సీ జిరాక్స్ ప్రతులు, రైతు ఫొటోను జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో ఈ నెల 14 లోపు అందజేయాలన్నారు.

### ఢిల్లీకి తరలిన నాయకులు



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి ఢిల్లీకి వెళ్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో గుండ్లపల్లి భరత్‌గౌడ్, చీర శ్రీశైలం, ఎరుకల హేమేందర్, మధార్‌గౌడ్, చీర సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### అక్రమ నిర్మాణాలపై చర్య తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. మండల కేంద్రంలో జీ ప్లస్‌కు అనుమతి తీసుకుని జీ ప్లస్–4కు మించి నిర్మాణాలు చేస్తున్నారని అందులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎంపీఓ పద్మావతిని సంప్రదించగా మండలంలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేస్తున్న 17 మందికి నోటీసులు అందజేశామని, మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పక్కన అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తికి ఇప్పటికే మూడు సార్లు నోటీసులు అందజేశామని, పనులు ఆపివేయకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### తల్లిపాల వారోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు యశోద, ధనమ్మ, శ్రీవాణి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జలంధర్ రెడ్డి

వలిగొండ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎం. తుర్కపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని రాస్తారోకో



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం: మండలంలోని వడపర్తి నుంచి చీకటిమామిడి వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు మాట్లాడుతూ నెలల తరబడి రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డుపై కంకర పోసి రోలింగ్ చేయకుండా వదిలేయడంతో వాహనాలు అదుపు తప్పి కింద పడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, నాయకులు మధు, వెంకటేష్, సత్యనారయణ, దేవేందర్, లక్ష్మణ్ నాయక్, మంగ, ఎల్లమ్మ, లక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న సీఐ శంకర్

మోటకొండూర్: సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరమని సీఐ శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలు, మత్తు పదార్థాలతో కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామాల్లో ఎలాంటి నేరాలు జరగకుండా ప్రతిఒక్కరూ తమ నివాసాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎస్సై అశోక్, కానిస్టేబుళ్లు మధు, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించాలి

రామన్నపేట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలపాటు వైద్యసేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యురాలు జంపాల అండాలు కోరారు. మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో పీహెచ్‌సీని సందర్శించి సమస్యలపై అధ్యయనం చేశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులను , సిబ్బందిని నియమించాలన్నారు. అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి హేమలత, బొడ్డుపల్లి సంధ్య, కుక్కడపు ఎల్లమ్మ, అప్పం విజయ, గంటిపాక అశ్విని, మౌనిక పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14 గ్యాస్ సిలిండర్లు సీజ్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం సివిల్ సప్లయ్ అధికారులు హోటల్స్, చికెన్ సెంటర్లు, టీ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. కమర్షియల్ సిలిండర్లకు బదులు సబ్సిడీ డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించి వారి వద్ద నుంచి 14 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సివిల్‌సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ బాలమణి, ఆర్ఐ నర్సింహా రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోంది

మోత్కూరు : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లక్ష్యాలు, సాగు నీటి లబ్ధి, వనరుల వినియోగంపై మంగళవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఆయన స్వగృహంలో టీవీలో వీక్షించారు. అనారోగ్యం కారణంతో కార్యక్రమానికి హాజరు కాలేకపోయినట్లు తెలిపారు. రైతుల హక్కుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాలకు సాగు నీరు లభిస్తుందన్న వాస్తవాన్ని నిరాకరించి ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.

## బస్టాండ్‌లో అడ్డదిడ్డంగా పార్కింగ్



బస్టాండ్ లోపలికి వెళ్లే దారిలో ఉన్న వాహనాలు

మోత్కూరు : మోత్కూరులోని ఆర్టీసీ బస్టాండ్ లోకి వెళ్లే మార్గంలో వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో బస్టాండ్ లోపలికి వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ ఏర్పాటు చేయక పోవడంతోనే బైక్‌లను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## వికసిత గ్రామీణ భారతం బీజేపీతోనే సాధ్యం



బొమ్మలరామారం : కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



రామన్నపేట : కేంద్ర పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బొమ్మలరామారం: గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చీర గణేష్ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్ద శశిధర్ రెడ్డి, నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ పాముల పర్తి నరేష్‌చారి, ముత్యాల సురేందర్ రెడ్డి, ర్యాకల వెంకటేష్, మేకల మల్లేష్ పాల్గొన్నారు.

**కొమ్మాయిగూడెంలో గడపగడపకు బీజేపీ**

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గడపగడపకు బీజేపీ – ఇంటింటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ విధానాలను, కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జ్ తాటిపాముల శివకృష్ణ, బెల్లి లింగస్వామి, గోపగోని అశోక్, రేపాక లింగస్వామి, మచ్చ మహేష్, అశోక్, గుర్జాల నవీన్ రెడ్డి, మోర రాజయ్య, వీరమల్ల వీరేష్, నాగరాజు, కంచి రమేష్, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సీపీఎం మండల, పట్టణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. స్థానిక సంస్థలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరలో ఉద్యమ కార్యాచరణ అమలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, అందెల జ్యోతి, నాయకులు వడ్డేపల్లి యాదగిరి, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, జంగయ్య, జంగారెడ్డి, పుష్పలత, బుగ్గ లక్ష్మయ్య, పొనమోని కృష్ణ, కోట రమేశ్, పద్మారెడ్డి, వీరారెడ్డి, అశోక్, బాత్క బిక్షపతి, గంగారెడ్డి, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరిపొలాలు



ఇంద్రియాలలో నీట మునిగిన పొలాలు

భూదాన్‌పోచంపల్లి : మూసీ నుంచి వచ్చే సుద్ద కాలువ తెగడంతో మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని పంటపొలాలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఇటీవల నాట్లువేసిన వరి మొలకలు కొట్టుకుపోయాయి. వరదతో కొట్టుకొచ్చిన మట్టి, ఒండ్రు పొలాల్లో మేటవేశాయి. మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు పంటపొలాలను పరిశీలించారు. కాలువ గండిని పూడ్చాలని, పంటమునిగి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి పలువురు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

భువనగిరి టౌన్ : విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 5571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పదించకపోతే 23న రాష్ట్ర స్థాయిలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాదయ్య, వీరభద్రం, లక్ష్మీనర్సింహారెడ్డి, సైదులు, సత్తయ్య, భాస్కర్, లక్ష్మి పాల్గొన్నారు.

## అనుమానిత జంతువు పాదముద్రల కలకలం



పత్తి చేనులో పాదముద్రలను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

భువనగిరి : మండలంలోని బొల్లెపల్లి, రెడ్డినాయక్ తండా గ్రామాల మధ్య పత్తి చెనులో మంగళవారం అనుమానిత జంతువు పాద ముద్రలు కలకలం రేపాయి. చిరుత పాద ముద్రలను పోలిన అడుగులు ఉన్నట్లు సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకుని పాద ముద్రలను పరిశీలించారు. ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ పాద ముద్రలు పిల్లి, కుక్కలు ముద్రలను పోలీ ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాస్తవ విషయాన్ని తెల్పుతామన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

వలిగొండ : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల రాజయ్య, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మొగిలిపాక గోపాల్, కర్ణ కంటి యాదయ్య, కల్కూరి ముత్యాలు, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, భూమి మాధవి, గర్దాసు నరసింహ,భూమి బాల శంకర్, మద్దెల మారయ్య,కొండూరు సత్తయ్య, వేముల నాగరాజు, నరేందర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

చౌటుప్పల్ : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పార్టీకి బలమైన పునాదులున్నాయన్నారు. తాత్కాలికంగా ఒడిదుకులు ఎదురవుతున్న తిరిగి పార్టీకి పూర్వ వైభవం తీసుకోస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను పలువురు నాయకులు సన్మానించారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నయ్య, జిల్లా కమిటీ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహ, సుధాకర్, రాములు, పాపయ్య, బుచ్చయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బోనాల మహోత్సవం



బోనాల వేడుకలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బోనాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాల ఎత్తుకొని, పోతురాజుల విన్యాసాలతో ఆకట్టుకొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, ఉపాధ్యాయులు సంగీత, పద్మ, కృష్ణ, రేణుక, పల్లవి, లలిత, జయమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.